# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

బుధవారం 1 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 1, 2023

PEDDAPALLI

పేజీలు : 12
PAGES




ధర్మారం: ఎర్రగుంటపల్లి ర్యాలీలో మహిళలకు అభివాదం చేస్తున్న ధర్మపురి ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఈశ్వర్

## యాభై ఏండ్లు ఏం చేయనోళ్లు ఇప్పుడేం చేస్తరు?

- కాంగ్రెసోళ్లను నమ్మి మోసపోవద్దు
- హత్యా రాజకీయాలు సరికాదు
- బీఆర్ఎస్ హయాంలోనే అన్ని వర్గాల సంక్షేమం
- ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- బీఆర్ఎస్‌లో చేరిన ఎర్రగుంటపల్లి యాదవ సంఘం నాయకులు
- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన అమాత్యుడు

.. 9లో




ధరూర్‌లోని తమ ఇంటి ముందు మూగల వెంకటస్వామి, ప్రమీల దంపతులు

### రాష్ట్రం రాబట్టె మా కల నెరవేరింది

మాది జగిత్యాల అర్బన్ మండలం ధరూర్. నేను స్వర్ణకార వృత్తి పని చేస్త. నా భార్య ఇంటి పని చేస్తది. మాకు ఇద్దరు కొడుకులు, ఒక బిడ్డ. ఉన్న దాంట్లో కూతురికి పెండ్లి చేసినం. పెద్ద కొడుకు మూగల హరీశ్ మెడికల్‌షాప్‌లో పని చేస్తండు. చిన్న కొడుకు నరేశ్ చిన్నప్పటి నుంచి చదువులో ముందంజలో ఉండెటోడు. బీటెక్ చేసిండు. తెలంగాణ గవర్నమెంట్ అచ్చిన తర్వాత నేను జాబ్ కొడ్తనే అనెటోడు. అన్నట్టే రాష్ట్రం అచ్చింది. జాబ్‌లు పడ్డయి. నా కొడుకు పోలీస్ కొలువు కోసం కష్టపడ్డడు. 2016ల కానిస్టేబుల్ ఉద్యోగం కోసం ప్రయత్నం చేసిండు. కానీ, అప్పుడు రాలె. మళ్ల 2020ల ప్రిపేరైండు. అనుకున్నట్టే పోలీస్ కొలువు సాధించిండు. మా కాందాన్ల ప్రభుత్వ ఉద్యోగం చేసేటోళ్లే ఎవరు లేరు. నా చిన్న కొడుకు నరేశ్‌తో ఆ బాధ తీరింది. తెలంగాణ రాబట్టే నా కొడుక్కి కొలువు అచ్చింది. మా కల నెరవేరింది. ఇప్పుడు ఎక్కడికెళ్లినా నాకు గర్వంగా ఉన్నది. మా కొడుకు లెక్కనే ఎంతో మంది పేద, మధ్యతరగతి వర్గాల పిల్లలు గవర్నమెంట్ నౌకర్లు కొట్టిన్రు.

- మూగల వెంకటస్వామి, ప్రమీల దంపతులు (జగిత్యాల)




# స్వరాష్ట్రంలో కొలువుల వెలుగులు

తెలంగాణ ఏర్పాటు తర్వాత పారదర్శకంగా ఉద్యోగ నియామక ప్రక్రియ

ఉద్యోగార్థులకు ఉచిత శిక్షణ ఇచ్చి మరీ ప్రోత్సాహం

దశాబ్దాల తర్వాత భర్తీకి నోచుకున్న ఖాళీలు

ఉమ్మడి జిల్లాలో వేలాది మందికి జాబ్స్

పేద, మధ్య తరగతి వర్గాల పిల్లలకు ఉద్యోగాలు

కుటుంబాల్లో హర్షాతిరేకాలు

సీఎం కేసీఆర్ కృషితోనే తమ పిల్లల కల నెరవేరిందంటున్న తల్లిదండ్రులు

..6లో



## రాష్ట్ర సర్కారు సహకారం.. యువత కల సాకారం

అవి రెక్కాడితేగానీ డొక్కాడని బతుకులు. నిరుపేద కుటుంబాలు. 'తమ జీవితాలు ఇంతే.. పిల్లల భవిష్యత్ అయినా బాగుండాలి' అని కష్టపడి చదివించినా భవిష్యత్‌కు భరోసా లేని గడ్డు పరిస్థితులు. ప్రభుత్వాలు ఎన్నిమారుతున్నా ఏండ్ల తరబడి ఉద్యోగాల భర్తీ లేక ఆగమైపోయిన కుటుంబాల కొలువుల కల స్వరాష్ట్రంలో నెరవేరింది. నీళ్లు, నిధులు, నియామకాలు లక్ష్యంగా బీఆర్ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చీ రాగానే జంబో నోటిఫికేషన్లు వేస్తూ ఉద్యోగాలు కట్టబెట్టింది. గ్రూప్స్, పోలీస్, ఇరిగేషన్, వ్యవసాయశాఖ, పంచాయతీ ఇలా ప్రతి శాఖలో దశాబ్దాలుగా భర్తీకి నోచుకొని వేలాది పోస్టుల్లో నియామకాలు చేపట్టగా, యువత కల నెరవేరింది. ముఖ్యంగా పేద, మధ్య తరగతి కుటుంబాలకు భరోసా దొరికింది. పైరవీలు, అవినీతికి తావులేకుండా కేసీఆర్ సర్కారు కృషితోనే తమ పిల్లలకు ఉద్యోగాలు వచ్చాయని, తమ దశ తిరిగిందని తల్లిదండ్రులు సంతోషపడుతున్నారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెబుతున్నారు.

- పెద్దపల్లి, అక్టోబర్ 31 (నమస్తే తెలంగాణ)



పెద్దపల్లి రూరల్: భోజన్నపేటలో ఓటెయ్యాలని మహిళలను అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

## బీఆర్ఎస్‌తోనే సంక్షేమ ఫలాలు

- కాంగ్రెస్‌ను నమ్మితే గోస తప్పదు • ఆ పార్టీ హయాంలో బురద రోడ్లు • నేడు కేసీఆర్ పాలనలో తారు రోడ్లు
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- దాసరికి అడగడుగునా ఘన స్వాగతం

.. 12లో

## కేసీఆర్‌తోనే సింగరేణి భవిష్యత్

- బొగ్గు గని కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపింది ఆయనే
- కార్మికుల హక్కులను పోగొట్టిన తెలంగాణ ద్రోహుల మాటలు నమ్మద్దు • సంస్థను కాపాడిన బీఆర్ఎస్‌కు అండగా నిలుద్దాం • గులాబీ జెండాను మరోసారి ఎగురవేద్దాం
- రామగుండం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్
- వకీల్‌పల్లి గనిపై గేట్‌మీటింగ్

## రైస్ మిల్ ఇండస్ట్రీకి కేసీఆర్ అండ

- కాంగ్రెస్ హయాంలో కుదేలైన పరిశ్రమకు చేయూత
- రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సర్దార్ రవీందర్‌సింగ్ • రైస్‌మిల్లర్లతో ఆత్మీయ సమ్మేళనం
- రైస్‌మిల్ ఇండ్రస్ట్రీని కాపాడింది సీఎం కేసీఆరే • పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి

.. 12లో



యైటింక్లయిన్ కాలనీ: మాట్లాడుతున్న రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పక్కన టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి

.. 9లో